www.prajavinikidi.com

RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం    తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం  తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,7013016545

సంపుటి - 3   సంచిక -29   మంగళవారం 29 ఏప్రిల్ 2025   ఎడిటర్ : మారేపల్లి అశోక్   పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## కాశ్మీర్‌లో కొనసాగుతున్న
# ఉగ్రవాదుల వేట

- నలుగురు ముష్కరులు నక్కిన స్థావరాల గుర్తింపు
- దొరికినట్లే దొరికి తప్పించుకుంటున్న ఉగ్రవాదులు
- ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలు లేపేస్తున్న పాక్



శ్రీనగర్**ఏప్రిల్ 28 ప్రజావినికిడి** వైపు పహల్గాం ఉగ్రవాదుల కోసం భద్రతా దళాల వేట ముమ్మరంగా సాగుతోంది. మరోవైపు పాక్ ఆక్రమిత కాశ్మీర్‌లో ఉగ్రస్థావరాలను, పాక్ తరలిస్తోందని సమాచారం అందుతోంది. ఇక పహల్గామ్ నిందితుల్లో ఇప్పటికే ఆ నలుగురి లొకేషన్లను నాలుగుసార్లు ట్రాక్ చేయగా.. వారు త్రుటిలో తప్పించుకొన్నారు. ఒకసారి భద్రతా దళాలు.. ఉగ్రవాదులకు మధ్య కాల్పులు కూడా చోటుచేసుకొన్నాయి. దక్షిణ కశ్మీర్లోని అడవుల్లో దళాలు పలు సందర్భాల్లో వారికి అత్యంత దగ్గరగా వచ్చాయని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రిక పేర్కొంది. ముఖ్యంగా స్థానికులు ఇచ్చిన సమాచారంతో మిగతాది 2లో...

## ఖజానా ఖాళీ చేసి
# నిందలు..!



### కేసీఆర్ ప్రసంగంపై తీవ్రంగా స్పందించిన రేవంత్ రెడ్డి

- కేసీఆర్ ప్రసంగం అక్కసుతో ఉందని, స్పష్టత లోపించిందని విమర్శ
- రాహుల్ గాంధీతో తనకు గ్యాప్ లేదని స్పష్టం చేసిన రేవంత్
- మావోయిస్టులతో చర్చలకు శాంతి కమిటీ ఏర్పాటుపై జానారెడ్డితో సీఎం భేటీ



హైదరాబాద్ **ఏప్రిల్ 28 ప్రజావినికిడి** బీఆర్ఎస్ ఎల్కతుర్తిలో నిర్వహించిన పార్టీ రజతోత్సవ సభలో ఆ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన ప్రసంగంపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. కేసీఆర్ ప్రసంగం పూర్తిగా అక్కసుతో నిండి ఉందని, ఆయన మాటల్లో స్పష్టత కొరవడిందని రేవంత్ రెడ్డి విమర్శించారు.రాష్ట్ర ఖజానాను కేసీఆర్ పూర్తిగా ఖాళీ చేసి, ఇప్పుడు ఆ నిందను కాంగ్రెస్ ప్రభుత్వంపై మోపే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు
మిగతాది 2లో...

## ఓటీటీలు, సోషల్ మీడియాలో అశ్లీల కంటెంట్... కేంద్రానికి
# సుప్రీం నోటీసులు




- ఓటీటీ, సోషల్ మీడియాలో అశ్లీల కంటెంట్ నియంత్రణపై సుప్రీంకోర్టులో విచారణ
- నియంత్రణ కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ
- కేంద్ర ప్రభుత్వం, పలు ఓటీటీ, సోషల్ మీడియా సంస్థలకు నోటీసులు జారీ
- ఇలాంటి కంటెంట్‌తో మనసులు కలుషితమవుతాయని, నేరాలు పెరుగుతాయని కోర్టు ఆందోళన

2లో

## గ్రూప్1 పిటిషనర్లకు
# హైకోర్టు జరిమానా



హైదరాబాద్:**ఏప్రిల్ 28 ప్రజావినికిడి** తప్పుడు ప్రమాణ పత్రాలతో పిటిషన్ దాఖలు చేసి న గ్రూ ప్1 అభ్యర్థులకు హైకోర్టు రూ.20 వేల జరిమానా విధించింది. వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించిం ది. టిజిపిఎస్‌సి నిర్వహించిన గ్రూప్1 మూల్యాంకనంలో అవకతవకలు చోటు చే సుకున్నాయంటూ మొత్తం 19మంది పిటిషన్ దాఖలు చేశారు. మెమోకు, వెబ్‌సైట్‌లోని మార్కులకు తేడాలున్నాయని పిటిషన్‌లో పేర్కొన్నారు. రీవాల్యుయేషన్ చేసి మార్కులు పారదర్శకంగా వెల్లడించాలని కోరారు. దీనిపై న్యాయమూర్తి జస్టిస్ నగేశ్ బీమపాక సోమవారం విచారణ చేపట్టా రు. పిటిషనర్లు తప్పుడు ప్రమాణ పత్రాలు దాఖలు చేశారని టిజిపిఎస్‌సి తరపు న్యా యవాది కోర్టుకు వెల్లడించారు. ప్రాథమిక వివరాలను పరిశీలించిన న్యాయస్థానం అ భ్యర్థులు తప్పుడు అఫిడవిట్ ఇచ్చారని పే ర్కొంది. వాస్తవాలను దాచి కోర్టును తప్పు దోవ పట్టించారని ఆగ్రహం వ్యక్తం చేసింది.



# పద్మ అవార్డుల ప్రధానం

### - రాష్ట్రపతి ముర్ము చేతుల మీదుగా పద్మ భూషణ్ అందుకున్న బాలకృష్ణ

న్యూఢిల్లీ**ఏప్రిల్ 28 ప్రజావినికిడి** ప్రముఖ సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పద్మ భూషణ్ అవార్డు అందుకున్నారు. రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఆయనకు పురస్కారం అందజేశారు. రాష్ట్రపతి భవన్‌లో పద్మ అవార్డుల వేడుక జరిగింది. గణతంత్ర దినోత్సవం వేళ కేంద్ర ప్రభుత్వం పద్మ పురస్కారాలు ప్రకటించిన సంగతి తెలిసిందే. 2025 సంవత్సరానికి గాను పద్మ పురస్కారాలను కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. సోమవారం పద్మ పురస్కారాల ప్రదానోత్సవం ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో అట్టహాసంగా జరిగింది. మిగతా 2లో...

## ఆనాటి ధరణితో
## రైతుకు కష్టాలకు..
## ఈనాటి భూభారతితో
## రైతుకు సుఖాలు..

3లో



# మరిన్ని పోరాటలకు సిద్ధం



- రాష్ట్ర ప్రభుత్వ అరాచకాలను, అన్యాయాలను ఎండగడతాం కెసిఆరే
- స్వయంగా ముందుండి పోరాడుతానని ప్రకటించడంతో
- శ్రేణుల్లో ఉరకలెత్తుతున్న ఉత్సాహం
- రాష్ట్రంలో తిరిగి అధికారంలోకి వచ్చేదిబిఆర్ఎస్సే
- వరంగల్ సభకు లక్షలాదిగా తరలివచ్చిన ప్రజలు చెబుతున్నసందేశం ఇదే
- రజతోత్సవ సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికీధన్యవాదాలు
- బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్

4లో



## పెయింటింగ్ ఎగ్జిబిషన్ ప్రారంభించిన సిఎం రేవంత్

హైదరాబాద్ **ఏప్రిల్ 28 ప్రజావినికిడి** హైదరాబాద్ కావూరి హిల్స్ లో చిత్రకారుడు నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పెయింటింగ్ ఎగ్జిబిషన్ ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభించారు. మాదాపూర్ ఆర్ట్ గ్యాలరీలో చిత్రకారుడు నవీన్ రెడ్డి గీసిన చిత్రాల ప్రదర్శనను ఏర్పాటు చేశారు. మే 4వ తేదీ వరకు ఈ చిత్ర ప్రదర్శన సాగుతుందని నిర్వాహకులు తెలిపారు. కృష్ణతత్తంపై నవీన్ రెడ్డి వేసిన చిత్రాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో యూఎస్ కాన్సుల్ జనరల్ జెనిఫర్, మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కాశ్మీర్‌లో కొనసాగుతున్న ఉగ్రవాదుల వేట

(మొదటి పేజీ తరువాయి)

ఇంటెలిజెన్స్ నెట్‌వర్క్ ఎప్పటికప్పుడు వారి లొకేషన్లను గుర్తిస్తున్నారు. వారు మా కనుచూపు మేరలోకి వచ్చినా.. కాల్పులు జరిపి తప్పించుకొంటున్నారు. ఇక్కడ అడవులు అత్యంత చిక్కగా ఉన్నాయి. మనకు కనిపిస్తున్నా.. ధ్రువీకరించుకోవాల్సి ఉంటుంది. వారిని పట్టుకొని తీరతాం. కొన్ని రోజులు మాత్రమే మిగిలిఉందని ఓ సైనిక అధికారి వ్యాఖ్యానించారు. ఉగ్రవాదులను తొలుత అనంతనాగ్‌లోని పహల్గాం తెహస్లీ వద్ద గుర్తించారు. కానీ, దళాలు అక్కడికి చేరేలోపు వారు చిక్కటి అడవుల్లోకి పారిపోయారు. ఆ తర్వాత కుల్గాం అడవుల్లో వారి కదలికలు కనిపించాయి. అక్కడికి చేరుకొన్న భద్రతా దళాలపై కాల్పులు జరిపి పారిపోయారు. అనంతరం తిరిగి త్రాల్ కొండల్లో వారు ఉన్నట్లు- దళాలు గుర్తించాయి. అక్కడి నుంచి వారు జారుకొన్నాక కొకెర్నాగ్‌లో లొకేషన్ బయటపడింది. వారు ప్రస్తుతం ఈ ప్రాంతం చుట్టు-పక్కలే ఉండొచ్చని చెబుతున్నారు. ఒక గ్రామంలోని ఇంట్లో వారు రాత్రి భోజనానికి వెళ్లగా అక్కడికి దళాలు చేరుకోవడంతో.. ఆహారం తీసుకొని వారు పారిపోయినట్లు- సైనికాధికారి వెల్లడించారు. ప్రస్తుతం ఉగ్రవాదులు తమకు అవసరమైన నిత్యావసరాల సేకరణలో అత్యంత అప్రమత్తంగా వ్యవహరిస్తున్నారు. సాధారణంగా వీరు గ్రామాల సమీపంలోకి వెళ్లినప్పుడు అక్కడ ఉండే స్థానిక సహాయకులను సంప్రదించి అడవుల్లోకి ఆహారం తెప్పించుకొంటారు. ఆ సమయంలో దళాలకు హ్యూమన్ ఇం-టె-లిజెన్స్ లభిస్తుంది. కానీ వీరు చాలా అప్రమత్తంగా ఉన్నారని అధికారులు చెబుతున్నారు. ఉగ్రవాదులు కిష్ట్వార్ ప్రాంతంలోకి ప్రవేశిస్తే.. భద్రతా దళాలకు సమస్యలు రావొచ్చని భావిస్తున్నారు. ఇక్కడి పర్వతాలు పహల్గాం వైపు శిఖరాలతో కలిసి ఉంటాయి. తక్కువ మంచు ఉండటంతో.. ఉగ్రవాదులు అక్కడి నుంచి వారు చిక్కటి అడవులు ఉన్న జమ్మూ ప్రాంతంలోకి ప్రవేశించడానికి అవకాశం లభిస్తుంది. ప్రస్తుతం ఆర్మీ, సీఆర్పీఎఫ్, జమ్మూకశ్మీర్ పోలీసులు పహల్గాం చుట్టు-పక్కల అడవులను జల్లెడ పడుతున్నారు. ఉగ్రవాదులు బైసరన్ లోయలో కొందరు సందర్శకుల నుంచి మొబైల్ ఫోన్లు లాక్కొన్నారు. తమ వారితో మాట్లాడేందుకు వాటిని వాడొచ్చన్న అనుమానాలు ఉండటంతో టె-క్నికల్ ఇంటెలిజెన్స్ బృందాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయి. పహల్గాం ఉగ్రదాడితో భారత్- పాకిస్థాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్నాయి. భారత్ తగిన సమాధానం ఇచ్చే సూచనలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఈ తరుణంలో పీవోకేలోని ఉగ్రవాద లాంచ్ ప్యాడ్‌లను పాకిస్థాన్ సైన్యం ఖాళీ చేయిస్తున్నట్లు తెలుస్తోంది. వారిని ఆర్మీ షెల్టర్లు, బంకర్లకు తరలించడం ప్రారంభించింది. ఈ మేరకు నిఘా వర్గాలను ఉటంకిస్తూ జాతీయ మీడియాలో కథనం ప్రచురితమైంది.

భారత భద్రతా సంస్థలు క్రియాశీలకంగా ఉన్న పలు లాంచ్‌ప్యాడ్‌లను గుర్తించిన నేపథ్యంలో పాక్ ఈ చర్యలు తీసుకుంటు-న్నట్లు- తెలుస్తోంది. పీఓకేలోని కెల్, సర్ది, దుధ్నియల్, అత్ముఖం, జురా, లిపా, పచ్చిబన్, ఫార్వర్డ్ కహుతా, కొట్లి వంటి పలు ప్రాంతాల నుంచి ఉగ్రవాదులను తరలిస్తున్నట్లు- నిఘా వర్గాల సమాచారం. ఉగ్రవాదులు జమ్మూకశ్మీర్‌లోకి చొరబడటానికి ముందు వారు నివసించే కీలక కేంద్రాలుగా ఈ లాంచ్‌ప్యాడ్స్ పనిచేస్తాయి. వీటిలో 150 నుంచి 200 మంది శిక్షణ పొందిన ఉగ్రవాదులు ఉన్నారని, వారంతా చొరబాటుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నాయి. పహల్గాం లో ఏప్రిల్ 22న పర్యాటకులపై ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే. ఈ ఘటనతో భారత్, పాక్‌ల ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పాక్‌తో దౌత్య సంబంధాలకు సంబంధించి భారత్ కీలక నిర్ణయాలు తీసుకుంది. సింధూ జలాల ఒప్పందం అమలును నిలిపివేయడంతో పాటు పాక్ పౌరులు తక్షణమే భారత్ విడిచివెళ్లాలని ఆదేశించింది. ఈ చర్యలతో దాయాది అక్కసు వెళ్లగక్కింది.

# ఎన్‌డిఏ రాజ్యసభ అభ్యర్థిగా పాకా

## ఖరారు చేసిన బిజెపి అధిష్టానం



అమరావతిఏప్రిల్ 28 ప్రజావినికిడిఏపీలో ఖాళీ అయిన రాజ్యసభ స్థానం భర్తీపై ఎట్టకేలకు ఉత్కంఠ వీడింది. మందకృష్ణ పేరు ఖరారు అవుతుందన్న ఊహాగానాలకు తెరదించారు. ఎన్డీయే అభ్యర్థిగా పాకా వెంకటసత్యనారాయణను అధిష్ఠానం ప్రకటించింది. ఆయన ప్రస్తుతం ఏపీ భాజపా క్రమశిక్షణ కమిటీ ఛైర్మన్‌గా ఉన్నారు. విజయసాయిరెడ్డి రాజీనామాతో రాజ్యసభలో ఒక స్థానం ఖాళీ అయ్యింది. మరో రెండేళ్ల పదవీ కాలం ఉన్న నేపథ్యంలో ఉపఎన్నికకు ఎన్నికల సంఘం ఇటీ-వల నోటిఫికేషన్ విడుదల చేసింది. మంగళవారం మధ్యాహ్నం 3 గంటలతో నామినేషన్ గడువు ముగియనున్న నేపథ్యంలో.. భాజపా ఏపీ కోర్ కమిటీ- సమావేశమైంది. పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి యూరప్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు. పాకా వెంకటసత్యనారాయణవైపు మొగ్గు చూపిన పార్టీ అధిష్ఠానం ..ఆయన్ని అభ్యర్థిగా ఖరారు చేసింది. దీంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నిక కానున్నారు.

# పద్మ అవార్డుల ప్రధానం

(మొదటి పేజీ తరువాయి)

భారత రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా పలు రంగాల్లో విశేష కృషిని అందించిన కళాకారులు అవార్డులను అందుకున్నారు.ఈ సందర్భంగా తెలుగు సినీ పరిశ్రమ నుండి హీరో నందమూరి బాలకృష్ణకి కేంద్రం పద్మ భూషణ్ అవార్డును అందుకున్నారు. తెలుగుదనం ఉట్టిపడేలా పంచె కట్టులో బాలకృష్ణ'పద్మ' అవార్డుల ప్రదానోత్సవానికి హాజరయ్యారు. దిల్లీలోని మాన్‌సింగ్ రోడ్డు నుంచి రాష్ట్రపతి భవన్‌కు కుటుంబంతో కలిసి ఆయన బయలుదేరిన దృశ్యాలు నెట్టింట వైరల్ అయ్యాయి. తండ్రి అడుగు జాడల్లో ప్రయాణించి నటుడిగా ప్రశంసలు దక్కించుకున్నారు బాలకృష్ణ. గతేడాది 50 ఏళ్ల సినీ ప్రయాణాన్ని పూర్తి చేసుకున్నారు. పౌరాణికం, జానపదం, సాంఘికం, సైన్స్ ఫిక్షన్, బయోపిక్.. ఇలా అన్ని జానర్లను టచ్ చేసిన ఏ-కై-క అగ్ర నటు-డిగా ఆయన తెలుగు ప్రేక్షకుల మది దోచుకున్నారు. క్యాన్సర్ ఆస్పత్రి ఛైర్మన్‌గా ఎంతో మందికి ఆపన్న హస్తం అందిస్తున్నారు. ఈ క్రమంలో కేంద్ర ప్రభుత్వం ఆయనకు 'పద్మభూషణ్' పురస్కారాన్ని ప్రకటించింది.

## ఓటీటీలు, సోషల్ మీడియాలో

# అశ్లీల కంటెంట్... కేంద్రానికి సుప్రీం నోటీసులు

న్యూఢిల్లీ,ఏప్రిల్ 28 ప్రజావినికిడి

ఓటీటీ వేదికలు, సామాజిక మాధ్యమాల్లో ప్రసారమవుతున్న అశ్లీల, అసభ్యకరమైన కంటెంట్‌ను నియంత్రించాలంటూ దాఖలైన పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. ఈ అంశంపై స్పందన తెలియజేయాలని కోరుతూ కేంద్ర ప్రభుత్వంతో పాటు పలు ఓటీటీ, సోషల్ మీడియా సంస్థలకు సోమవారం నోటీసులు జారీ చేసింది.

జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసిహ్‌లతో కూడిన ధర్మాసనం ఈ పిటిషన్‌ను విచారించింది. ఓటీటీ, సోషల్ మీడియాలో లైంగికంగా అసభ్యకరమైన కంటెంట్‌ను నిషేధించేందుకు, కట్టడి చేసేందుకు మార్గదర్శకాలు రూపొందించాలని, ఇందుకోసం ఒక జాతీయ కంటెంట్ నియంత్రణ అథారిటీని ఏర్పాటు చేయాలని ఐదుగురు పిటిషనర్లు తమ వ్యాజ్యంలో కోర్టును అభ్యర్థించారు. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు కేంద్రాన్ని ఆదేశించింది.

విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపించారు. ఈ తరహా కంటెంట్ నియంత్రణకు సంబంధించి ఇప్పటికే కొన్ని నిబంధనలు అమల్లో ఉన్నాయని, భవిష్యత్తులో మరిన్ని కఠిన నిబంధనలను అమలు చేస్తామని ఆయన ధర్మాసనానికి తెలిపారు.ఈ సందర్భంగా ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి అభ్యంతరకరమైన కంటెంట్ వల్ల కేవలం పిల్లలు, యువత మాత్రమే కాకుండా పెద్దల ఆలోచనలు కూడా కలుషితం అవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేసింది. ఇది సమాజంలో వికృత పోకడలకు, అసహజ లైంగిక ధోరణులకు దారితీసే ప్రమాదం ఉందని పేర్కొంది. తద్వారా దేశంలో నేరాల సంఖ్య పెరిగే అవకాశం ఉందని హెచ్చరించింది.అయితే, విచారణ సమయంలో పిటిషనర్లు పరిపాలన, కార్యనిర్వాహక వ్యవహారాలకు సంబంధించిన అంశాన్ని లేవనెత్తారని జస్టిస్ బీఆర్ గవాయ్ ప్రస్తావించారు. ఇప్పటికే న్యాయస్థానాలు పరిపాలన, కార్యనిర్వాహక విషయాల్లో జోక్యం చేసుకుంటున్నాయనే ఆరోపణలు తమపై వస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు. ఈ నేపథ్యంలో, తదుపరి విచారణలో కేంద్రం, సంబంధిత సంస్థలు తమ స్పందనను తెలియజేయాల్సి ఉంటుంది.

# ఖజానా ఖాళీ చేసి నిందలు

(మొదటి పేజీ తరువాయి)

. బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే స్థితిలో లేరని, కేసీఆర్ అభద్రతాభావంతో మాట్లాడుతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీకి, తనకు మధ్య దూరం పెరిగిందంటూ వస్తున్న ప్రచారాన్ని ఆయన కొట్టిపారేశారు. రాహుల్ గాంధీతో తనకు ఉన్న అనుబంధం గురించి ప్రత్యేకంగా చెప్పనవసరం లేదని స్పష్టం చేశారు.అవసరాలకు అనుగుణంగా కేసీఆర్, ప్రధాని నరేంద్ర మోదీ తమ వైఖరిని మార్చుకుంటున్నారని విమర్శించారు. దేశానికి దివంగత ప్రధాని ఇందిరా గాంధీ లాంటి నాయకత్వం అవసరమని ఆయన అభిప్రాయపడ్డారు.ఇదిలా ఉండగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పార్టీ సీనియర్ నేత, మాజీ మంత్రి జానారెడ్డితో సమావేశమయ్యారు. ఈ భేటీ సందర్భంగా పలు కీలక అంశాలు చర్చకు వచ్చినట్లు తెలుస్తోంది. ముఖ్యంగా, రాష్ట్రంలో మావోయిస్టులతో చర్చలు జరిపేందుకు వీలుగా ఒక శాంతి కమిటీని ఏర్పాటు చేయాలనే ఆలోచన ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఈ అంశంపై పార్టీలో తదుపరి చర్చల బాధ్యతను జానారెడ్డి, మరో సీనియర్ నేత కె. కేశవరావు చూస్తారని చెప్పారు.ఎమ్మెల్యేలు ప్రజల్లోకి వెళ్లాలని, వారు వెళితేనే పథకాలు ప్రజల్లోకి వెళతాయని అన్నారు. పార్టీలో ఓపికగా ఉంటే పదవులు వస్తాయని అన్నారు. ఇష్టానుసారంగా మాట్లాడితే పార్టీ నేతలే నష్టపోతారని హెచ్చరించారు.

# టెన్త్ మెమోల్లో మార్కులతో పాటు గ్రేడింగ్

హైదరాబాద్ ఏప్రిల్ 28 ప్రజావినికిడి పదో తరగతి మార్కుల మెమోలను ఎలా ముద్రించాలన్న అంశానికి సర్కారు ఎట్టకేలకు తెరదించింది. 2024-25 విద్యాసంవత్సరానికి పదో తరగతి మెమోలపై మార్కులతోపాటు గ్రేడ్స్‌ను సైతం ముద్రించాలని నిర్ణయించింది. విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా తాజాగా ఉత్తర్వులు విడుదలచేశారు. పదో తరగతిలో ఈ విద్యాసంవత్సరం నుంచి గ్రేడింగ్ విధానాన్ని తీసేశారు. గ్రేడ్లస్థానంలో మార్కుల విధానాన్ని అమల్లోకి తీసుకొచ్చారు. ఇంటర్నల్స్‌ను రద్దుచేయాలని తీసుకున్న నిర్ణయం ఆలస్యం కావడంతో ఈ ఒక్క ఏడాదికి ఇంటర్నల్స్ ఉంటాయని ప్రకటించారు. మెమోలపై మార్కులు ఎలా ముద్రించాలన్న అంశంపై ఏర్పాటు చేసిన కమిటీ పలు సిఫారసులు చేసింది. దీంతో ఫలితాల విడుదలకు లైన్ క్లియర్ అయ్యింది. రెండు, మూడు రోజుల్లో ఫలితాలు విడుదల కానున్నాయి.

# సోనియాను దేవత అనలేదా

## తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని ఎలా అంటారు

## అక్రమంగా పదిలక్షల కోట్లు సంపాదించినకెసిఆర్

## కెసిఆర్ వ్యాఖ్యలపై మండిపడ్డ మంత్రులు ఉత్తమ్,కెమటిరెడ్డి



నల్గొండ,ఏప్రిల్ 28 ప్రజావినికిడి: తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ నే విమర్శిస్తావా అని కేసీఆర్ తీరును మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కమార్ రెడ్డిలు ప్రశ్నించారు. కేసీఆర్ పదేండ్లలో 10 వేల అబద్ధాలు ఆడారని వారు విర్శించారు. ఏ మోహం పెట్టుకుని కాంగ్రెస్ ను విమర్శిస్తున్నారని ప్రశ్నించారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ దేవత అని కేసీఆర్ గతంలో అనలేదా అని ప్రశ్నించారు. సోనియా కాళ్లు మొక్కిన వ్యక్తి కేసీఆర్ అని కోమటిరెడ్డి అన్నారు. పదేండ్లలో కేసీఆర్ అక్రమంగా 10 లక్షల కోట్లు సంపాదించారని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో అవినీతికి పాల్పడిన అధికారులు కొందరు జైల్లో ఉంటే మరి కొందరు అమెరికాలో ఉన్నారని విమర్శించారు. తాము అబద్దాలు చెప్పి ఉంటే ఎప్పుడో అధికారం లోకి వచ్చే వాళ్లమన్నారు. మేం తల్చుకుంటే బీఆర్ఎస్ కంటే తలదన్నే మీటింగ్ పెట్టగలమన్నారు. తెలంగాణ ఇచ్చిన దేవత సోనియాగాంధీ అని కేసీఆర్ అనలేదా అని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రశ్నించారు. ఇప్పుడు ఆయనే.. తెలంగాణ విలన్ కాంగ్రెస్ పార్టీ అని దారుణంగా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. తెలంగాణ ఇచ్చినప్పుడు కుటుంబ సమేతంగా వెళ్లి సోనియాగాంధీ ఆశీస్సులు తీసుకోలేదా? హైదరాబాద్‌తో కూడిన తెలంగాణను సోనియాగాంధీ ఇచ్చారని అసెంబ్లీలో కేసీఆర్ అనలేదా? ఇచ్చిన ప్రతి హామీని ఈ ప్రభుత్వం క్రమక్రమంగా నెరవేరుస్తోంది. కేసీఆర్ పదేళ్లు అధికారంలో ఉండి రూ.10వేల కోట్లు- దోచుకుతిన్నారు. ధరణి పోర్టల్ తీసుకొచ్చి వేల ఎకరాలు ఆక్రమించుకున్నారు. మంత్రులు, అధికారుల ఫోన్లు ట్యాపింగ్ చేయించి.. అధికార దుర్వినియోగానికి పాల్పడ్డారు. పదేళ్లు పాలించిన కేసీఆర్.. ఉద్యోగులకు సరిగా జీతాలు కూడా ఇవ్వలేదని విమర్శించారు. మరో దశాబ్ధం నల్గొండ కాంగ్రెస్ దేనన్నారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. అభివృద్ధి విషయంలో తాము ఎక్కడా రాజీపడబోమన్నారు. నల్గొండకు రూ. 700 కోట్లతో రింగ్ రోడ్డు నిర్మిస్తున్నామనిచెప్పారు ఉత్తమ్. కాంగ్రెస్ పార్టీకి ఉమ్మడి నల్గొండ జిల్లా కంచుకోట అని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. భవిష్యత్‌లోనూ కాంగ్రెస్‌ను సమర్థంగా నడిపించే నేతలు ఈ జిల్లాలో ఉన్నారని చెప్పారు. నల్గొండ కలెక్టరేట్‌లో అదనపు బ్లాక్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డితో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నల్గొండ పట్టణాన్ని మంత్రి కోమటిరెడ్డి అద్భుతంగా తీర్చిదిద్దుతున్నారని కితాబిచ్చారు. గత భారాస ప్రభుత్వం నల్గొండ జిల్లాను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. డిండి, ఏదుల ప్రాజెక్టులను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు. ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులను పదేళ్లపాటు- కేసీఆర్ పట్టించుకోలేదు. ఈ ప్రభుత్వం మళ్లీ పని ప్రారంభించిన కొన్ని రోజులకే దురదృష్టవశాత్తు ప్రమాదం జరిగింది.

# సుద్దపూసలా మాట్లాడుతున్నావ్..

- మీ అంజయ్య యాదవ్ టిడిపి నుండి టిఆర్ఎస్ పార్టీకి మారలేదా..?
- మీ నాయకుల వేధింపులకే మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి శ్యాంసుందర్ రెడ్డి పార్టీని వీడలేదా..?
- ఊడిగానికి.. మోచేతి నీళ్లు తాగడానికి కేరాఫ్ అడ్రస్ నువ్వు..
- మా ఎమ్మెల్యే శంకర్ ను విమర్శిస్తే ఊరుకోం.. అబద్దాలకోరు నెంబర్ వన్ కేసీఆరే
- ప్రాజెక్టుల పేర,భూ దందాలు సెటిల్మెంట్ల పేరిట వేలా కోట్లు వెనకేసుకున్నారో అందరికీ తెలుసు..
- రాష్ట్రాన్ని అప్పుల్లో నెంబర్ వన్ గా నిలిపింది మీ కేసీఆర్..
- రాసేటోళ్లు బరాబర్ రాస్తారు దమ్ముంటే కాచుకో..
- ఎన్నికల టైం లో నియోజకవర్గాన్ని వదిలి ఇతర నియోజకవర్గాల్లో ఊడిగం చేసే సన్యాసివు నీవు..
- మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు గత ఎన్నికల్లో నువ్వు ఎక్కడెక్కడ బొక్కలు పెట్టావో అందరికీ తెలుసు..
- ఎమ్మెల్యే శంకర్ పై మాట్లాడేటంత గొప్పోడి కావు రాజా వరప్రసాద్..



ప్రజావినికిడి,(షాద్ నగర్):

అధికారం కోసం పార్టీ కండువాలు మార్చిన మీ నాయకుడు మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ గురించి నీకు తెలియకపోవడం శోచనీయం..రాజా వరప్రసాద్ కు కాసింత రాజకీయ అవగాహన కూడా లేకపోవడం విడ్డూరంగా ఉందని కాంగ్రెస్ యువ నాయకుడు జీనికుంట్ల నవీన్ కుమార్ గౌడ్ షాద్ నగర్ బిఆర్ఎస్ నాయకుడు రాజా వరప్రసాద్ కు కౌంటర్ ఇచ్చారు.

రాజా వరప్రసాద్ మీడియా సమావేశం పేరిట విడుదల చేసిన విషయాలపై కాంగ్రెస్ యువ నాయకుడు జీనీకుంట్ల నవీన్ కుమార్ గౌడ్ ఫైర్ అయ్యారు.మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ మొదట తెలుగుదేశం పార్టీలో ఉన్నారని ఆ తర్వాత టిఆర్ఎస్ పార్టీలో వచ్చారన్న విషయం రాజ వరప్రసాద్ కు రాజకీయ అవగాహన లేకపోవడం సిగ్గుచేటు అన్నారు.మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి వల్ల ఎమ్మెల్యే శంకర్ గెలిచారని చెబుతున్న రాజవరప్రసాద్ అసలు వాళ్ళు టిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీకి ఎందుకు వచ్చారు నీకు తెలియదా? అని ప్రశ్నించారు.టిఆర్ఎస్ పార్టీలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, శ్యాంసుందర్ రెడ్డిలకు ఏలాంటి పరిస్థితులు కల్పించారు రాజా వరప్రసాద్ కు తెలియదా? పొమ్మనలేక పొగ పెట్టి వారికి రాజకీయ విలువలు లేకుండా చేసింది మీ పార్టీ కాదా?అని ప్రశ్నించారు.రాజా వరప్రసాద్ పుట్టుకతోనే టిఆర్ఎస్ పార్టీలో ఉన్నారా? అంతకుముందు ఏ పార్టీలో ఉన్నారో చెప్పాలని సవాల్ విసిరారు.కౌన్సిలర్ గా పోటీ చేస్తే పట్టుమని పది ఓట్లు కూడా సంపాదించని నువ్వు మా ఎమ్మెల్యే శంకర్ గురించి మాట్లాడేటంత మొగుడివి కావని అన్నారు.ఎవరి గెలుపు,ఎవరి స్థాయి ఏమిటో ప్రజలు నిర్ణయిస్తారని బిఆర్ఎస్ నాయకులు నిర్ణయించలేరని హితవు పలికారు. ఎన్నికల్లో ఖర్చు పెట్టే కోట్ల రూపాయలు ఎవరికి ఎలా వచ్చాయో? షాద్ నగర్ ప్రజలకు అందరికీ తెలుసని ఈ నియోజకవర్గానికి గత పది సంవత్సరాలలో ఒకరు ఎమ్మెల్యే అయితే షాడో ఎమ్మెల్యేలు ఎంతమంది ఉన్నారో కూడా అందరికీ తెలుసు అన్నారు. ఆరు చేతుల సంపాదించి ఎలా కోట్లు కూడా పెట్టారు.షాద్ నగర్ నియోజకవర్గంలో ఏ మండలం ఎవరు పంచుకున్నారు. నియోజకవర్గ ప్రజలకు అన్ని విషయాలు తెలుసు అన్నారు. ఊడిగం విషయానికి వస్తే రాజవరప్రసాద్ ఎన్నికల సమయంలో ఎక్కడ ఉంటాడు అందరికీ తెలిసిందే అన్నారు.వనపర్తి అడ్డాగా చేసుకుని అక్కడ ఉంటూ సొంత నియోజకవర్గంలో గోడచాటు రాజకీయాలు చేసిన ఘనత నీదని మరిచావా? అని దెప్పి పొడిచారు.మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు పక్కలో బల్లములా ఆయన వ్యతిరేకంగా వనపర్తిలో ఉండి నువ్వు ఎంతమందికి ఏం చేశావు మాకు అన్ని విషయాలు తెలుసు..ఇప్పుడు నంగనాచి తుంగబుర్రలా మాట్లాడుతున్న నీకు అసలు రాజకీయ విలువలు ఉన్నాయా? రాజా వరప్రసాద్ అని నవీన్ కుమార్ గౌడ్ ప్రశ్నించారు.అసలు తాగి వాగడం మానుకోవాలని నవీన్ కుమార్ గౌడ్ హితవు పలికారు.ఇక రాజకీయాలు పాలన జోలికి వస్తే ఎవరి రాజకీయం ఎవరి పాలన ఏమిటో రాబోయే రోజుల్లో గట్టిగా తెలుస్తుంది. ఇల్లు అలకగానే పండగ కాదని ముందుంది ముసళ్ళ పండగ అని హెచ్చరించారు.స్థానిక ఎన్నికల్లో ఎవరి సత్తా ఏమిటో తెలుస్తుందని సవాల్ విసిరారు. స్థానిక ఎన్నికల్లో వనపర్తి పారిపోకుండా ఇక్కడే ఉంటే రాజకీయాలు అర్థమవుతాయని రాజా వరప్రసాద్ కు సవాల్ విసిరారు. ఉనికి కోసం ఎవరు ప్రకటనలు చేస్తున్నారు అందరికీ తెలుసు అన్నారు.నాలుగు గారడి మాటలు మాట్లాడితే మీ అరుపులకు భయపడేవారు ఇక్కడ ఎవరూ లేరని గుర్తించాలన్నారు. ఎవరికి ఎంత పరిజ్ఞానం ఉందో అందరికీ తెలుసు అన్నారు.మీ పరిజ్ఞానం కూడా ఏ పాటిదో అందరికీ తెలుస్తుంది అన్నారు.రాసేవాళ్ళు ఎప్పుడూ ఉంటారు.బరాబర్ రాస్తారు వాస్తవాలనే ఇష్టం వచ్చినట్లు రాస్తారు.దమ్ముంటే నువ్వు అడ్డుకో..పిచ్చి ప్రేలాపనలు చేస్తే సాక్షాదారలతో సహా నీ అన్ని విషయాలు బయటపెట్టడానికి మేము సిద్ధమే.ఎవరు ఎంత అక్రమ మార్గంలో సంపాదించారు వక్ర మార్గంలో కూడపెట్టారు చెబుతాం..చర్చకు రా తేల్చుకుందాం..! సుద్దపూసలా మాట్లాడడం మానుకో.. వాస్తవాలు గ్రహించుకో..పార్టీ కండువాలు ఎవరు మార్చారు ఎంతమంది మార్చారు చర్చ పెడదాం..మీరు పార్టీలు మారకుండా ఈ స్థాయికి వచ్చారా తెలుసుకుందాం.. ప్రాజెక్టుల పేరు భూ దందాలు సెటిల్మెంట్లు ఎలా కోట్లు వెనకేసుకున్నారు కూడా చెబుతాం. ఊడిగానికి మోచేతి నీళ్లు తాగడానికి కేరాఫ్ అడ్రస్ నువ్వు. అబద్దాలకోరు మీ కెసిఆర్ 100 అబద్ధాలు నీకు చూపిస్తాం దమ్ముంటే వచ్చి చర్చకు కూర్చో. మిగులు బడ్జెట్ ను అప్పుల కుప్పగా మార్చిన మీ కెసిఆర్ గురించి మాకు సోది చెప్పకు.ఇతర నియోజకవర్గాల రాజకీయాలకు ఊడిగం చేసే సన్యాసివి నువ్వు మాకు చెప్పేటంత వాడివి కావు అని గ్రహించుకో.ఇప్పుడు కూడా ఎవరికి ఊడిగం చేస్తున్నావు గుర్తుంచుకో..

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం 29 ఏప్రిల్ 2025

# ఆనాటి ధరణితో రైతుకు కష్టాలకు..
# ఈనాటి భూభారతితో రైతుకు సుఖాలు..

- భూభారతితో రైతులకు భూ భద్రత..
- ఇందిరమ్మ ప్రభుత్వంలో 5 లక్షల 45 వేల భూ సమస్యల దరఖాస్తుల పరిష్కారం..
- గిరిజన ప్రాంతాలలో భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీ..
- భూ సమస్యల పరిష్కారానికి రైతుల వద్దకే అధికారులు..
- రాష్ట్రంలోని 28 జిల్లాల్లో పైలెట్ ప్రాజెక్టుగా ఒక్క మండలాన్ని ఎంపిక..
- అశ్వరావుపేట భూ భారతి అవగాహన సదస్సులో రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణం, సమాచారం పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి..





**ప్రజావినికిడి, అశ్వరావుపేట /(హైదరాబాద్):** ఆనాటి ధరణి తో రైతులకు ఏర్పడిన కష్టాలకు ఈనాటి భూభారతితో రైతులకు సుఖాలు చేకూరుతాయని రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి చట్టం- 2025 లో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట శ్రీశ్రీ ఫంక్షన్ హాల్ నందు సోమవారం నిర్వహించిన భూభారతి అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా రాష్ట్ర రెవెన్యూ,గృహ నిర్మాణ,సమాచారం పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఈ గిరిజన ప్రాంతంలో గిరిజనులు గిరిజన ఇతరులు తరతరాలుగా అన్నదమ్ములుగా, అక్క చెల్లెలుగా జీవిస్తున్న ఈ ప్రాంతంలో ఈ మాయదారి ధరణి వచ్చిన వారు శత్రువులుగా చేసుకునే విధంగా ఆనాటి చట్టంలో లుసుగులు కారణంగా ప్రజలు అనేక ఇబ్బందులు, కష్టాలు పడ్డమాట వాస్తవం అన్నారు. దానివల్ల గత ఎన్నికల్లో ఆనాటి ప్రభుత్వానికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన మరుక్షణమే ప్రజల సమస్యల పరిష్కారానికి, పేదవాడి కన్నీరు తుడిచే విధంగా ప్రజలందరికీ ఉపయోగపడే నిజమైన చట్టాన్ని ఈ భూభారతిని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నాడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ప్రజలకు అంకితం చేసామన్నారు. గత ప్రభుత్వం అర్ధరాత్రి దొరవారి కుటుంబ సభ్యులు అనుచరులకు ఉపయోగపడే విధంగా ధరణి చట్టాన్ని రూపొందిస్తే ఈనాటి ఇందిరమ్మ ప్రభుత్వం తరతరాలుగా తాతలు,ముత్తాతలు నుంచి ఏ భూమి నైతే సాగు చేసుకుంటూ ఉన్న భూమి ధరణి కారణంగా పాసుబుక్ లో నమోదు కాకపోతే కార్డు కార్డులో ఎక్కించండి అంటూ అధికారుల చుట్టూ తిరిగిన ఆనాటి ధరణిలో అవకాశం కల్పించలేదని, ఈనాటి భూభారతిలో సామాన్య రైతులకు అటువంటి ఇబ్బందులు లేకుండా ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోగానే ఎమ్మార్వో, ఆర్డీవో,అడిషనల్ కలెక్టర్,కలెక్టర్ మరియు సీసీఎల్ఏ స్థాయిల్లో పరిష్కరించడానికి అవకాశం కల్పించామన్నారు. రైతు బంధు కోసం ఆనాటి ప్రభుత్వం 2020 నా ధరణి చట్టం తీసుకువచ్చి భూమి కొనుక్కొని ఆ భూమి రిజిస్ట్రేషన్ చేస్తే మరికొన్ని డబ్బులు ఖర్చు చేసి మీరందరూ ఆన్లైన్లో అప్లై చేసుకుంటే తప్పకుండా వాళ్లకి పట్టా ఇస్తామని ఆనాటి ప్రభుత్వం ప్రజలను మోసం చేసింది కానీ దరఖాస్తు చేసుకున్న 9 లక్షల 26 వేల మంది రైతులు దరఖాస్తులకు ఎటువంటి పరిష్కారం చూపలేదు అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే 5,లక్షల 45 వేల దరఖాస్తులను పరిష్కారం చేసాం అన్నారు. భూ సమస్యల కోసం రైతులు అధికారుల చుట్టూ తిరగనవసరం లేకుండా తాసిల్దార్లు ప్రతి గ్రామంలో రెవెన్యూ సభలు నిర్వహించడం ద్వారా దరఖాస్తులను సేకరించి వాటి పరిష్కరిస్తామన్నారు. రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా నాలుగు మండలాల్లో వచ్చిన దరఖాస్తులను జూన్ 2 రాష్ట్ర అవతరణ దినోత్సవం నాటికి పరిష్కారాలు చూపుతామన్నారు. అదేవిధంగా రాష్ట్ర వ్యాప్తంగా మే రెండవ తేదీ నుండి హైదరాబాద్ మినహా మిగిలిన 28 జిల్లాల్లో ఒక్కో మండలాన్ని పైలెట్ ప్రాజెక్టుగా తీసుకొని వచ్చిన దరఖాస్తులను ఆగస్టు 15 నాటికి పరిష్కరిస్తామన్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో సుజాతనగర్ మండలంను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయడం జరిగిందన్నారు. గిరిజన ప్రాంతంలో 170 చట్టం వలన తరతరాలుగా కొన్ని ఇబ్బందులు ఉన్నమాట వాస్తవం అన్నారు. గిరిజన ప్రాంతంలో భూ సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆయన తెలిపారు. పోయే కొద్ది రోజుల్లోనే ఆ కమిటీ గిరిజన ప్రాంతాల్లో భూ సమస్యల శాశ్వత పరిష్కారం చూపుతుందన్నారు. అశ్వరావుపేట నియోజకవర్గంలో 911,152 సర్వే నెంబర్లు లో ఇబ్బందులు ఉన్నాయని గత రివ్యూ మీటింగ్ లో స్థానిక శాసనసభ్యులు తమ దృష్టికి తీసుకొచ్చారని, వాటిని పరిష్కరించామని, అవి త్వరలోనే ప్రజలకు అందుతాయని మంత్రి తెలిపారు. గతంలో భూ సర్వే చేయాలంటే మూడు నుంచి నాలుగు నెలలు పట్టేదని,రైతులకు ఇబ్బంది తప్పకుండా రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ట్రైనింగ్ ఇచ్చిన ప్రైవేట్ లైసెన్సు గల సర్వేయర్లను తీసుకుని అతి త్వరలోనే రాష్ట్రంలో భూ సర్వే చేపడతామన్నారు. గత ప్రభుత్వం వారి స్వప్రయోజన కోసం వీఆర్ఏ,వీఆర్వో వ్యవస్థను రద్దు చేసిందని,వారిలో అర్హులైన వారిని ఎంపిక చేసి రాష్ట్రవ్యాప్తంగా 10956 రెవెన్యూ గ్రామాలలో ఈ ఇందిరమ్మ ప్రభుత్వం రైతులకు అందుబాటులో ఉండే విధంగా రెవెన్యూ అధికారులను నియమిస్తుందని అన్నారు. ఒక చట్టాన్ని చేస్తే ప్రభుత్వం ఆ రాష్ట్రంలోనే ఉండే ప్రజలు ఆ చట్టాన్ని చూసి ఆనందపడి సంతోషించాలని,ఆ విధంగా ప్రజలు మెచ్చే, నచ్చే చట్టం భూభారతి అన్నారు. ధరణి లాంటి చట్టాల వల్ల ఏ పాపము పుణ్యమో తెలియని సామాన్య రైతన్నలకు కొద్దికొద్దిగా భూములు ఉన్న రైతులు ఎంతో అభద్రత కలిగి నిద్రలేని రాత్రులు ఎన్ని కష్టాలు అనుభవించారు ప్రత్యక్షంగా ఇక్కడ ఉన్న రైతులే చెప్పారు అన్నారు. ఈనాటి ప్రభుత్వం రూపొందించిన భూభారతి చట్టం ద్వారా రైతులందరికీ పూర్తి భద్రత కల్పిస్తున్నామన్నారు.

# ఎమ్మెల్సీ నవీన్ రెడ్డిని
## ప్రత్యేకంగా అభినందించిన కేటీఆర్..

**బీఆర్ఎస్ రజతోత్సవ సభ సందర్భంగా**
**తనకు ఇచ్చిన పనిని పూర్తి చేసిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**
**బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి..**




**ప్రజావినికిడి,(హైదరాబాద్):** వరంగల్ లోని ఎల్కతుర్తి లో బీఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు సంబంధించిన హుస్నాబాద్ ఇతర కార్యక్రమాల ఏర్పాటులో చేయాల్సిన కొన్ని పనులను చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డికి సూచించారు. ఈ సందర్భంగా కేటీఆర్ చెప్పిన పనిని ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి దగ్గరుండి పూర్తి చేసిన సందర్భంగా ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డిని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రత్యేకంగా అభినందిస్తూ రానున్న రోజుల్లో బీఆర్ఎస్ పార్టీ నిర్వహించే మరిన్ని కార్యక్రమాల ఏర్పాటులో చురుకుగా పాల్గొనలని అభినందిస్తూ నీకు మంచి భవిష్యత్తు ఉంటుందని ఆశిర్వధించాడు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ, బీఆర్ఎస్ రజతోత్సవ సభ విజయవంతం చేసిన ప్రతి ఒక్క బీఆర్ఎస్ నాయకులకు,కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదములు తెలియ జేశారు.

# జోనల్ కమిషనర్ హేమంత్ పాటిల్ ని కలిసి డివిజన్ సమస్య పైన వినతి పత్రాన్ని అందజేసిన కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్..




**ప్రజావినికిడి,(కొత్తపేట):** సోమవారం రోజు ఎల్బీనగర్ సర్కిల్ జోనల్ కమిషనర్ హేమంత్ పాటిల్ ని కలిసి డివిజన్ సమస్య పైన వినతి పత్రాన్ని అందజేసిన కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్

కొత్తపేట్ డివిజన్ పరిధిలో గల కాలనీలలో చౌరస్తాలలో మొత్తం 22 నూతన ఐమాక్స్ మోడ్రాన్ లైట్స్ ఏర్పాటు చేయించాలని కోరారు. కొత్తపేట డివిజన్ పరిధిలోని కాలనీలలో భారీ వరదలకు రోడ్లన్నీ గుంతలు పడిపోయాయని, నూతన రోడ్లను మంజూరు చేయాలని జోనల్ కమిషనర్ ని కార్పొరేటర్ కోరారు. కాలనీలలో కమ్యూనిటీ హాల్ మరమ్మత్తులు కూడా చేయించాలని లేనిచోట్ల నూతన కమ్యూనిటీ హాల్ లను ఏర్పాటు చేయించాలని కోరడం జరిగింది. కొత్తపేట డివిజన్ పరిదిలో రానున్న వర్షాకాలం భారీగా వరదలు సంభవించే అవకాశం ఉంటుందని అన్నారు. వెంటనే బాక్స్ డ్రైనేజ్ పనులు ప్రారంభించి పూర్తి చేయాలని జోనల్ కమిషనర్ ని కోరారు. వారు వెంటనే సానుకూలంగా స్పందించి నూతన ఐమాక్స్ లైట్లను ఏర్పాటు చేయిస్తామని,రోడ్లు బాక్స్ డ్రైనేజ్ పనులు చేయిస్థామని జోనల్ కమిషనర్ తెలియజేశారు.

# శరీర దారుఢ్యానికి కరాటే శిక్షణ అవసరం:సుధాకర్

**కరాటే విద్యార్థులకు ప్రధానోత్సవం.. -మాస్టర్ పి.ఎం.రామును అభినందించిన అతిథులు..**





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):** శరీర దారుఢ్యానికి, మానసిక వికాసానికి కరాటే శిక్షణ ఎంతగానో దోహదపడుతుందని అథ్లెటిక్స్ జాతీయ క్రీడాకారులు సుధాకర్ అన్నారు. యొద్ద గోజురియో కరాటే డు ఆర్గనైజషన్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం మన్సూరాబాద్ లోని నాగార్జున హై స్కూల్ లో కరాటే బెల్ట్ టెస్టును నిర్వహించారు. బెల్టుల ప్రదానోత్సవానికి ముఖ్య అతిథిగా సుధాకర్ హాజరై విద్యార్థినీ విద్యార్థులకు బెల్టులను ప్రధానం చేసి ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మరక్షణకు,శరీర దారుఢ్యానికి కరాటే శిక్షణ ఉపయోగపడుతుందని తెలిపారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. క్రీడల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ క్రీడల్లో తర్ఫీదు పొందేందుకు మొగ్గు చూపాలని సూచించారు. కరాటే రంగంలో విద్యార్థినీ విద్యార్థులను ప్రోత్సహిస్తున్న మాస్టర్ పి.ఎం.రాము తదితరులను ఆయన అభినందించారు. అంతకుముందు సుధాకర్ ను నిర్వాహకులు శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టి.శ్రీనివాస్,బి.రాము, ఎ.సతీష్, టి.సంజీవ్ సింగ్,అరుణ్ కుమార్, కరాటే విద్యార్థులు పాల్గొన్నారు.

# పాకిస్తాన్ ఉగ్రవాదులను వెంటనే శిక్షించాలి.
## కొవ్వొత్తులతో ర్యాలీ..



**ప్రజావినికిడి,(నాగోల్):** నాగోల్ లోని సాయి నగర్ లో జమ్ము కాశ్మీర్ లోని పహల్గాం లో పాకిస్తాన్ ఉగ్రవాద దాడులకు చనిపోయిన వారికి నివాళి అర్పిస్తూ సాయి నగర్ మహిళా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కొవ్వొత్తుల ప్రదర్శన కు షాహిదా బేగం అధ్యక్షత న జరిగిన కార్యక్రమానికి భారత జాతీయ మహిళా సమైక్య రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎండి ఫై మీద ర్యాలీలో పాల్గొని పాకిస్తాన్ ఉగ్రవాదులు నశించాలని ఉగ్రవాద దాడిని ఖండిస్తూ ఉగ్రవాదం నశించాలని నినాదాలతో సాయి నగర్ రోడ్డుపైన చౌరస్తా వరకు ర్యాలీగా కొవ్వొత్తులతో ప్రదర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పద్మ,అంజమ్మ ప్రమీల, మణెమ్మ, చెన్నమ్మ,లావణ్య బాలమణి లలిత సత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలను పక్కనపెట్టి
# జల్సాల కోసం బిఆర్ఎస్ సభ..
## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..



**ప్రజావినికిడి, (షాద్ నగర్):** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ కెసిఆర్ వరంగల్ సభా తీరుపై నిప్పులు చెరిగారు. కొడుకు కేటీఆర్ డ్రగ్స్ రాజా అని కూతురు కవిత లిక్కర్ రాణి, అల్లుడు అగ్గిపెట్ట మచ్చ వీరందరి రాజకీయ ప్రాబల్యం పెంచేందుకు కెసిఆర్ 14 నెలల తర్వాత భారీ బహిరంగ సభను రజతోత్సవాల పేరిట ఏర్పాటు చేశాడని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన సన్యాసి కెసిఆర్ అంటూ తీవ్రంగా విరుచుకుపడ్డారు. మిగులు బడ్జెట్ రాష్ట్రంగా ఉన్న ప్రాంతాన్ని అప్పుల కుప్పగా మార్చి కుటుంబ ఆర్థిక ప్రయోజనాలకి పెద్దపీట వేసిన కేసిఆర్ కాంగ్రెస్ గురించి మాట్లాడే నైతిక హక్కు లేదన్నారు. సభలో హరిశ్చంద్రుడిలా మాట్లాడిన కెసిఆర్ పదేళ్ల పాలనలో దళిత ముఖ్యమంత్రి హామీ నుండి ఉద్యమకారులపై కేసుల ఎత్తివేత వరకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేరలేదని మొత్తం 100 హామీలకు సంబంధించిన చిట్టాను మీడియాకు విడుదల చేశారు. 100 హామీలతో మోసాలు చేసిన కేసీఆర్ ఏ మొహం పెట్టుకొని 25 సంవత్సరాల రజతోత్సవ సభ ఏర్పాటు చేశారని సిగ్గు లజ్జ ఉండాలి అంటూ ఘాటుగా విమర్శించారు. టిఆర్ఎస్ రజతోత్సవ సభ గులాబి పార్టీ గులాముల సభగా ఆయన అభివర్ణించారు. ఏడాది తర్వాత కేవలం జల్సా చేసుకునేందుకు ఏర్పాటుచేసిన సభగా ఆయన విమర్శించారు. రజతోత్సవ సభ ద్వారా ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని, కెసిఆర్ సొంత డబ్బా కొట్టుకున్నారని పేర్కొన్నారు. గులాబీ గులాములు బస్సులో నేరుగా పెగ్గులు తాగుతూ మజా చేస్తూ సభకు వెళ్లిన తీరు సోషల్ మీడియాలో అన్ని బట్టబయలు అవుతున్నాయని ఎద్దేవా చేశారు.



## తన భూమిని పట్టా భూమిగా మార్చాలని
# యువకుడి వినూత్న నిరసన..

**ప్రజావినికిడి,(రంగారెడ్డి):** రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని మంగళపల్లి గ్రామంలో తన భూమిని పట్టా భూమిగా మార్చాలని ఎన్ని దరఖాస్తులు పెట్టుకున్న అధికారులు స్పందించడం లేదని భూమిలోని చెట్టుకు తలకిందులుగా వేలాడుతూ నిరసన వ్యక్తం చేసిన యువకుడు.

## జమ్ము కాశ్మీర్ పహల్గామ్ లో ఉగ్రవాద దాడికి నిరసనగా
# క్యాండిల్ ర్యాలీ నిర్వహించిన నాగోల్ బండ్లగూడ ఐకాన్ వాకర్ సంఘం సభ్యులు..




**ప్రజావినికిడి,(నాగోల్):** ఎల్బీనగర్నియోజకవర్గం నాగోల్ బండ్లగూడ ఐకాన్ వాకర్ సంఘం ఆధ్వర్యంలో జమ్ము కాశ్మీర్ పహల్గామ్ లో టూరిస్టులపై ఉగ్రవాద దాడికి నిరసనగా,ప్రాణాలు కోల్పోయిన అమాయక టూరిస్టుల ఆత్మలకు శాంతి చేకూరాలని కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ఉగ్ర దాడిలో పాల్గొన్న ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని,ఈ ఉగ్ర దాడిలో ప్రాణాలు కోల్పోయిన కుటుంబాలను భారత ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తూర్పాటి చిరంజీవి, ఈశ్వర్ గౌడ్,సిహెచ్ చిరంజీవి గౌడ్, పెంటారెడ్డి,నరేందర్ రెడ్డి,సిహెచ్.రమేష్ గౌడ్,చందు,బాబు, చారి,తదితరులు పెద్ద ఎత్తున పాల్గొని, నివాళులు అర్పించడం జరిగింది.

## భారత జాతీయ మహిళా సమాఖ్య రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో పెన్షన్ వితంతువులు వృద్ధాప్య ఒంటరి మహిళ,పింఛన్ల కోసం,

# జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందజేత






**ప్రజావినికిడి,(రంగారెడ్డి):** రంగారెడ్డి జిల్లా లో పెన్షన్స్,కోసం,వితంతువులు వృద్ధాప్య ఒంటరి మహిళ పింఛన్ల కోసం, అనేకసార్లు అప్లై చేయడం జరుగుతుంది అయినా రావట్లేదని వృద్ధులు చాలా బందులకు గురి అవుతున్నారు.గత మూడు నాలుగు సంవత్సరాల నుండి వృద్ధులు వితంతు, ఒంటరి మహిళలు ఎదురుచూస్తున్నారు. ప్రతి,పేద మహిళలకు, 2000 రూపాయలు ఇస్తామని,చెప్పిన ప్రభుత్వం ఇంతవరకు ఇవ్వలేదని,మహిళ,నూతన పెన్షన్స్ గురించి ఎదురు చూడడం జరుగుతుంది.పెన్షన్స్ రానివాళ్లు చాలా ఇబ్బంది పడుతున్నారు.కొత్త ప్రభుత్వం వచ్చి కూడా సంవత్సరం అయిపోయిన కూడా ఇంకా పెన్షన్స్ రావట్లేదు వృద్ధులు వితంతువులు ఎన్నిసార్లు ఎమ్మార్వో ఆఫీస్ ల చుట్టూ తిరుగుతున్నారు. మేము కూడా గతంలో ఎమ్మార్వో కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది దయచేసి పెన్షన్స్ త్వరగా వచ్చేలాగా,చర్యలు చేపట్టాలని తమరితో విజ్ఞప్తి, చేయుచున్నాంరంగారెడ్డి జిల్లా కలెక్టర్ అందుబాటులో లేకపోవడంతో జాయింట్ కలెక్టర్ ప్రతిమ సింగ్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా మహిళా నాయకులురంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి పైమీద రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల లక్ష్మీ రెడ్డి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షురాలు రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి యాదమ్మ యాదవ్ జిల్లా కౌన్సిల్ సభ్యులు సరూర్నగర్ మండల అధ్యక్షురాలు నాగమణి పాల్గొన్నారు.

# నిజాంపేట్ కార్పొరేషన్ మున్సిపల్ కార్మికుల మహా ధర్నా..

## రెండు నెలల పెండింగ్ వేతనాలు ఇవ్వటానికి హామీ -కార్మికుల-పోరాట ఫలితం.

### ఏ.అశోక్..సిఐటియు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు..

**ప్రజావినికిడి, (కుత్బుల్లాపూర్):**
నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో పనిచేస్తున్న పారిశుధ్య మరియు ఇతర కార్మికుల రెండు నెలల పెండింగ్ వేతనాల కొరకు తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ప్రగతి నగర్ లోని కార్పొరేషన్ కార్యాలయం వద్ద ఉదయం ఐదు గంటల నుండి కార్మికులు విధులు బహిష్కరించి నిరవధికంగా మహాధర్నా నిర్వహించటం జరిగింది.గత రెండు వారాలుగా వేతనాలు మరియు అనేక సమస్యల పరిష్కారం కొరకు కమిషనర్ ని కలిసి రెండు పర్యాయములు వినతిపత్రం సమర్పించి సమస్యల పరిష్కారం కొరకు సామరస్యంగా చర్చించడం జరిగింది. కమిషనర్ వేతనములు ట్రెజరీల ద్వారా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందని ఆ ప్రక్రియ ఆలస్యం అయినందువలన వేతనాలు సమయానికి ఇవ్వలేకపోయామని చెప్పారు.కావున సిఐటియు గా ట్రెజరీల నుంచి కాకుండా జనరల్ ఫండ్ నుంచే వేతనాలు ఇవ్వాలని డిమాండ్తో ధర్నా నిర్వహించటం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు ఏ అశోక్ మరియు జిల్లా నాయకులు ఎం. చంద్రశేఖర్ మాట్లాడుతూ కార్మికుల యొక్క న్యాయమైన సమస్యల పరిష్కారం చేయవలసిన అవసరం కమిషనర్ పై ఉందని తెలియజేశారు.రెండు మాసములుగా జీతాలు లేక కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్నారని కావున వెంటనే జనరల్ ఫండ్ నుంచి ఈరోజే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విధులను బహిష్కరించి చెల్లించే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని హెచ్చరించారు. కొంతమంది కార్మికులకు పిఎఫ్ ఎంతో కాలంగా కట్టయ్యి వేతనాలు వస్తున్నప్పటికీ గత నాలుగు ఐదు మాసాలుగా పిఎఫ్ సమస్యలను ఎత్తిచూపుతూ వారికి వేతనాలు చెల్లించటం



లేదు.ఇంతకాలం ఏ విధంగా వారికి వేతనాలు చెల్లించారనీ ప్రశ్నించారు.ఇది పచ్చి దుర్మార్గమన్నారు వెంటనే వీరి యొక్క పిఎఫ్ ఖాతాలకు సంబంధించిన సమస్యలు పరిష్కారం చేసి వారి వేతనాలు చెల్లించే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. అంతేకాకుండా కార్మికుల పని ప్రదేశాల్లో ప్రమాదాలకు గురైనప్పుడు అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని,వారికి భద్రత చర్యలు చేపట్టాలని కోరారు. ప్రమాదాలలో దెబ్బలు తగిలి విధులు నిర్వహించలేని కార్మికులకు ఆ రోజులన్నిటికీ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు.వేసవి అయినందువలన కార్మికులు మండుటెండలో పనిచేస్తున్నారని వారికి మంచినీటి సౌకర్యం కల్పించాలని కోరారు. అదేవిధంగా జిహెచ్ఎంసిలో అమలవుతున్న విధంగా పని గంటలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్నం12 గంటలకల్లా పని బంద్ పెట్టే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇంతవరకు సక్రమమైన పద్ధతిలో వారాంతపు సెలవులను అమలు చేయట్లేదు అని కచ్చితంగా వారాంతపు సెలవులు అమలు చేయాలని డిమాండ్ చేశారు.డ్రైవర్లుగా పని చేస్తున్న స్తున్న కార్మికులకు డ్రైవర్ వేతనం ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఎన్నిసార్లు విన్నవించిన కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వడం లేదని ఎద్దేవా చేశారు.
ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ సాబీర్ అలీ ఆదేశాలతో మేనేజర్ పవన్ కుమార్ ధర్నా ఉద్దేశించి డిమాండ్స్ పరిష్కారం కోసం కొన్ని హామీలు ఇవ్వడం జరిగింది.వేతనాలు ట్రెజరీ ద్వారా కాకుండా జనరల్ ఫండ్ నుంచి ఇస్తామని హామీ ఇచ్చారు. సాధ్యమైనంత వరకు ఈరోజు సాయంత్రం కి ఒక నెల వేతనం వేస్తామని లేనిపక్షంలో మే రెండవ తేదీ రెండు మాసాలు పెండింగ్ వేతనం కార్మికుల అకౌంట్స్ లో జమ చేస్తామని హామీ ఇచ్చారు.అదేవిధంగా వారం పది రోజుల్లో కార్మికులకు ఐడి కార్డ్స్ తయారుచేసి ఇస్తామన్నారు. మిగిలిన అన్ని సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా నాయకులు కార్మికులతో చర్చించి రెండో తేదీ కల్లా రెండు నెలల వేతనం ఇవ్వకుంటే మరల మూడవ తేదీ నుంచి విధులు బహిష్కరించి కార్మికులందరూ కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని అధికారులకు తెలియజేయడం జరిగింది.ఈ ధర్నా కార్యక్రమంలో
ఏఐటియుసి సీనియర్ నాయకులు యేసు రత్నం,జిల్లా కార్యదర్శి కే శ్రీనివాస్,మున్సిపల్ రంగం నాయకులు హరినాథ్,మండల నాయకులు పి.శ్రీనివాస్ ధర్నాలో పాల్గొని వారి యొక్క సంఘీభావం తెలియజేశారు.ధర్నా ఉద్దేశించి ప్రగతినగర్ మూడో డివిజన్ మాజీ కార్పొరేటర్ బి.వెంకట రామయ్య,సిఐటియు సీనియర్ నాయకులు జి వెంకటరాజ్యం వారి యొక్క సందేశాన్ని ఇచ్చారు.ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు పి.పెంటయ్య నాయకులు నరసింహ శ్రీను నరసమ్మ పుష్పమ్మ నారాయణ మనీ మహిపాల్ వెంకన్న మద్దిలేటి చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కులను కాల రాస్తే సహించం..

**మెదక్ ఎంపీ రఘునందన్ రావు హెచ్చరిక..**

**నాట్కో ఫార్మా మజ్దూర్ యూనియన్ జనరల్ బాడీ సమావేశానికి హాజరు..**

**మేకగూడా నాట్కో ఫార్మా వద్ద సమావేశం..**

**హాజరైన బిజెపి నేతలు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి, అందె బాబయ్య,దేపల్లి అశోక్ గౌడ్..**





**ప్రజావినికిడి, (కొత్తూరు):**
కార్మికుల హక్కులను కాల రాస్తే ఎట్టి పరిస్థితుల్లో సహించేది లేదని మెదక్ పార్లమెంట్ సభ్యులు,నాట్కో ఫార్మా మజ్దూర్ యూనియన్ అధ్యక్షులు రఘునందన్ రావు హెచ్చరిక జారీ చేశారు.సోమవారం సాయంత్రం రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం కొత్తూరు మండలం మేకగూడా నాట్కో కంపెనీ వద్ద మజ్దూర్ యూనియన్ జనరల్ బాడీ సమావేశానికి ఎంపీ రఘునందన్ రావు,యూనియన్ గౌరవాధ్యక్షులు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి,యూనియన్ ప్రధాన కార్యదర్శి రమేష్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య, జిల్లా నేత దేపల్లి అశోక్ గౌడ్, అరవింద్ చారి మాణిక్యం తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ, కార్మికుల హక్కులకు సంబంధించి యాజమాన్యం పట్టించుకోకపోతే ఊరుకునే ప్రసక్తే లేదని తెలిపారు. కార్మిక చట్ట ప్రకారం ఎన్నికలు జరపాల్సి ఉండగా యాజమాన్యం ఎందుకు నిర్లక్ష్యం చేస్తుందని ప్రశ్నించారు. ఉద్యోగ భద్రత, కార్మికులకు రావలసిన హక్కుల విషయంలో మజ్దూర్ యూనియన్ రాజులేని పోరాటం చేస్తుందని వివరించారు. కార్మికులు చెబుతున్న అనేక సమస్యలను తెలుసుకోవడం జరిగిందని వారు కోరిన విధంగా కంపెనీలో కార్మికులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మజ్దూర్ యూనియన్ కృషి చేస్తుందని పేర్కొన్నారు. యూనియన్ ఎన్నికల విషయంలో యాజమాన్యం ఇబ్బందులను సహించబోమని యూనియన్లు తెచ్చుకుంటే షో కాస్ నోటీసులు ఇస్తాం ఉద్యోగాలు తీసేస్తాం అని బెదిరింపులు ఉండరాదని హెచ్చరించారు. కార్మికుల న్యాయబద్ధమైన కోరికల విషయంలో యాజమాన్యం చేసుకుంటే తాము కూడా చూస్తూ ఊరుకోమని తాము కూడా అన్ని విషయాల్లో జోక్యం చేసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. కార్మికులు తమ ఇచ్చిన పూర్వకంగా ఏ యూనియన్ లోనైనా ఉండవచ్చని కానీ యాజమాన్యం వారిని బెదిరింపులకు దిగితే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నాట్కో కార్మికులకు అండగా నిలబడతామని స్పష్టం చేశారు.యూనియన్ ఎన్నికల విషయంలో యాజమాన్యం ఇలాంటి ఇబ్బందులు సృష్టించకూడదని హెచ్చరించారు. కార్మికులకు స్వేచ్ఛ సమానత్వం ఉద్యోగ భద్రత విషయంలో అండగా నిలబడతామని స్పష్టం చేశారు.జనరల్ బాడీ మీటింగులో పూర్తి స్థాయి కమిటీని నియమించుకున్నారు .కార్మిక
నాట్కో ఫార్మా మద్దూర్ యూనియన్ కెమికల్ డివిజన్ మేక గూడ, విలేజ్,మండల్ నందిగాంమ,ప్రెసిడెంట్ గా రఘునందన్ రావు మెదక్ ఎంపీ,జనరల్ సెక్రెటరీ ఏ రమేష్,అడ్వైజర్ శ్రీ వర్ధన్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వరరావు,చీఫ్ వైస్ ప్రెసిడెంట్ టి.శ్రీనివాసరావు వైస్ ప్రెసిడెంట్ కే.నాగభూషణం సిహెచ్ శ్రీనివాస్ జి.నరసింహ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ సత్యం రెడ్డి,జైంట్ సెక్యూరిటీ పీ.విష్ణు, ఎన్ని యాదిరెడ్డి,ఎన్ రామకృష్ణ.ఆర్గనైజేషన్ సెక్రటరీ ఆర్ రామ్ సింగ్,కె బాబు ఆర్ రామదాస్ వై,శ్యామ్ సుందర్ రెడ్డి,ట్రెజర్ ఆర్ శేఖర్ గారు కమిటీ మెంబర్స్.అల్వాల్ రమేష్ ఏ శివ నారాయణ,ఆర్. కుమార్ పి.శ్రీనివాసరెడ్డి ఎస్ సతీష్,డి.యాదయ్య జి.నరేష్ ఏ. ఆంజనేయులు వి పాండు,వై. మల్లేష్ పి.రాములు పి.రాజు ఎస్ రాందాస్, పి.పురుషోత్తం రెడ్డి, రాజేందర్ ఏ రవీంద్రనాథ్ టీ చరన్ సింగ్.అలాగే కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.కార్యక్రమము విజయవంతం చేసిన కార్మికులకు దన్యవాదాలు తెలియజేశారు.

# డమ్మీ పిస్టల్ తో బెదిరించి డబ్బులు దోచుకున్న దోపిడీ దొంగలు...

**ప్రజావినికిడి,(దుండిగల్):**
ఓ వ్యక్తిని పిస్టల్ తో బెదిరించి డబ్బులు దోచుకున్న 6గురు దోపిడీ నేరస్తులను అరెస్టు చేసిన దుండిగల్ పోలీసులు..వారి దగ్గర నుండి 5,25,000 నగదు నకిలీ రివాల్వర్ ఒక కత్తి,కారు,7 ఫోన్లు స్వాదీనము చేసుకున్నారు. వివరాల్లోకి వెళితే...5 సంవత్సరాల క్రితం వినోద్ కుమార్,తరుణ్ ల వ్యాపార లావాదేవీల మధ్య 50 లక్షలు పెట్టుబడి పెట్టిన తరుణ్..వ్యాపారం నుండి తప్పుకొని న్యూజలాండుకు వెళ్లిన వినోద్.వినోద్ బిట్ కాయిన్ లో బాగా సంపాదించాడని అతని నుండి డబ్బులు రాబట్టాలని భావించిన తరుణ్..పథకం ప్రకారం వినోద్ ను డమ్మీ పిస్టల్ తో బెదిరించిన తరుణ్ గ్యాంగ్..బలవంతం గా వినోద్ దగ్గర నుండి 5,25,000 డబ్బులు ట్రాన్స్ఫర్ చేయించుకున్న ముఠా..పోలీస్ లకు పిర్యాదు చేసిన వినోద్..6 గురు నేరస్తులను రిమాండ్ కు తరలించిన పోలీసులు..



## భూ భారతి కొత్త ఆర్ ఓ.ఆర్ చట్టం అవగాహన సదస్సు లో పాల్గొన్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..



**ప్రజావినికిడి (శంషాబాద్):**
శంషాబాద్ మండలంలోని కావేలిగూడ గ్రామం ఎంఎం గార్డెన్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ భూ భారతి ఆర్ వో ఆర్ కొత్త చట్టం అవగాహన సదస్సులో ఎమ్మెల్యే మాట్లాడుతూ, భూభారతి చట్టంపై రైతులకు మేలు జరుగుతుందని పెండింగ్ లో ఉన్న సాదా భాయ్ నామ వివిధ అన్ని రకాల పనులు సమస్యలు త్వరలోనే పరిష్కారం అవుతాయని భూ భారతి చట్టం ద్వారా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆర్ ఓ ఆర్ చట్టం ప్రజలకు మేలు జరుగుతుంది అన్నారు.ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి వెంకట్ రెడ్డి తహసిల్దార్ దత్తు కాంగ్రెస్ సీనియర్ నాయకులు నీరటి రాజు ముదిరాజ్.పార్టీ మండల అధ్యక్షుడు గడ్డం శేఖర్ యాదవ్ గ్రామాల ప్రజలు.ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మరిన్ని పోరాటలకు సిద్ధం

హైదరాబాద్, ఏప్రిల్ 28 ప్రజావినికిడ
భారత రాష్ట్ర సమితి రజతోత్సవ సందర్భంగా వరంగల్‌లో జరిగిన బహిరంగ సభకు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేసిన తెలంగాణ ప్రజలకు, సభను విజయవంతం చేయడంలో కీలకపాత్ర వహించిన పార్టీ నాయకులకు, కార్యకర్తలకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ ధన్యవాదాలు తెలిపారు. ఈ సభను లక్షల సంఖ్యలో ప్రజలు సభకు హాజరై, కెసిఆర్ నాయకత్వం పట్ల అచంచలమైన విశ్వాసాన్ని ప్రకటించారని కొనియాడారు. ఆదివారం సభ ద్వారా భారత రాష్ట్ర సమితి మరోసారి అధికారంలోకి రాబోతోందని స్పష్టమైందని అభిప్రాయపడ్డారు. దేశ రాజకీయ చరిత్రలో అతిపెద్ద బహిరంగ సభల్లో ఒకటిగా ఈ రజతోత్సవ సభ నిలిచిపోతుందని వ్యాఖ్యానించారు. బిఆర్ఎస్ ప్రజా బలాన్ని ఈ సభ మరోసారి నిరూపించిందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ట్రాఫిక్ నిర్వహణలో రాష్ట్ర పోలీసు యంత్రాంగం విఫలమైనప్పటికీ, లక్షలాది మంది ప్రజలు ముందే సభ ప్రాంగణానికి చేరుకోవడం తెలంగాణ ప్రజల నిబద్ధతకు నిదర్శనమని అన్నారు.
భారీ ట్రాఫిక్ సమస్యలు ఉన్నప్పటికీ, సభ విజయవంతంగా పూర్తి కావడం గర్వకారణమని తెలిపారు. ఆదివారం జరిగిన ఈ సమావేశం రజతోత్సవ సమావేశాల కార్యక్రమాలకు కేవలం ప్రారంభం మాత్రమేనని అన్నారు. కెసిఆర్ స్వయంగా తానే ముందుండి పోరాడతాను అని ప్రకటించడంతో, భవిష్యత్తులో మరిన్ని ప్రజా పోరాటాలకు సిద్ధం కావాలని కెటిఆర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఇప్పటికే తగిన సమయం ఇచ్చామని, ఇకపై ప్రతి అంశంపై ప్రభుత్వాన్ని వెంటాడుతామని స్పష్టం చేశారు. ప్రజలను చైతన్యపరిచేందుకు, ప్రభుత్వ వైఫల్యాలను, దోపిడీ చర్యలను మీడియా ద్వారా ఎండగట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వంతో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు చేసే అరాచకాలను, వారి ప్రచారాలను ఎక్కడికక్కడ ఎదుర్కొని ప్రజల్లో స్పష్టత తీసుకురావాలని, మరింత చురుకుగా ముందుకు సాగాలని తెలిపారు.

**పార్టీ శ్రేణులతో కెటిఆర్ టెలి కాన్ఫరెన్స్**

బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ నాయకులతో పాటు పార్టీ శ్రేణితో వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్రం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున స్పందించి సభ విజయవంతం కావడంలో మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రత్యేక కృషి చేసిన వరంగల్ జిల్లా పార్టీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలతో పాటు హుస్నాబాద్ మాజీ ఎంఎల్ఎ, పార్టీ కార్యకర్తలకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సభా ప్రాంగణం వద్ద గత నెల రోజులుగా నాయకులు, కార్యకర్తలు చేసిన కృషి ఫలితంగా ఈ సభ ఎంతో విజయవంతంగా జరిగిందని పేర్కొన్నారు. నాయకులందరి నిబద్ధత, కృషి వల్లనే ఇంత భారీ సభ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముగిసిందని ప్రశంసించారు.
స్థానిక శాసనసభ నియోజకవర్గాల ఇంచార్జ్‌లు, జిల్లా అధ్యక్షుల సమన్వయంతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన ప్రతి కార్యకర్త సురక్షితంగా తమ ఇండ్లకు చేరుకున్నారని, ఇందుకోసం శ్రమించిన ప్రతి నాయకునికి, కార్యకర్తకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. క్షేత్రస్థాయి నుంచి పార్టీ కేంద్ర కార్యాలయం వరకు ప్రతి ఒక్కరూ సభ విజయవంతం కావడానికే పని చేశారని కెటిఆర్ అభినందించారు. ఈ భారీ బహిరంగ సభను పక్కా ప్రణాళికతో, ఎలాంటి అవాంతరాలు లేకుండా విజయవంతం చేయగలిగామని పేర్కొన్నారు. సభ విజయవంతం కావడానికి కృషి చేసిన భారత రాష్ట్ర సమితి నాయకులకు, పార్టీ శ్రేణులకు, దగ్గరుండి ఏర్పాట్లను పర్యవేక్షించిన సీనియర్ నాయకులకు, సోషల్ మీడియా వారియర్లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. వీరందరి కృషితో ఈ చారిత్రాత్మక సభ మరువలేని ఘట్టంగా నిలిచిందని చెప్పారు. అదేవిధంగా, మంచి కవరేజ్‌తో సభా కార్యక్రమాలను ప్రజలకు అందించిన మీడియా మిత్రులకు కూడా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# కార్యకర్తల కృషి ఫలితంగానే వరంగల్ సభ విజయవంతం

## వరంగల్ సభకు తరలివచ్చిన షాద్ నగర్ నియోజకవర్గ ప్రతి కార్యకర్తకు, నాయకుడికి ధన్యవాదాలు - మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
తెలంగాణ ప్రజల ఆత్మగౌరవాన్ని మరోమారు ప్రపంచానికి చాటే విధంగా బీఆర్ఎస్ రజతోత్సవ వరంగల్ సభను విజయవంతమైందని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ సంతోషం వ్యక్తం చేశారు.ఏ సభ అయినా విజయవంతం కావాలంటే కార్యకర్తల శ్రమ,కృషి ప్రధానమని, ఎండను సైతం లెక్కచేయకుండా వరంగల్ సభలో పాల్గొనేందుకు తరలివచ్చిన షాద్ నగర్ నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు, నాయకుడికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానని పేర్కొన్నారు.ఇదే స్ఫూర్తిని కొనసాగించాలని ఆకాంక్షించారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613



# బెల్లంకొండ మూవీ కిష్కింధపురి

బెల్లంకొండ సాయి శ్రీనివాస్.. ప్రజంట్ వరుస సినిమాలు చేస్తున్న సంగతి తెలిసిందే. ఇక ఈ చిత్రాల్లో 'భైరవం' ఇంకా 'టైసన్ నాయుడు' చిత్రాల షూటింగ్ దాదాపు ఫినిషింగ్‌కి రాగా. ఇక ఈ సినిమాలు కాకుండా సాయి శ్రీనివాస్ కెరీర్ తన 11వ సినిమా కూడా రాబోతుంది. దర్శకుడు కౌశిక్ పగళ్ళపాటి తెరకెక్కిస్తున్న ఈ చిత్రంతో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తుండగా, నిర్మాత సాహు గారపాటి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇక గ్రిప్పింగ్ హర్రర్-మిస్టరీ బ్యాక్ డ్రాప్‌లో రాబోతున్న ఈ సినిమా గురించి..తాజాగా మేకర్స్ ఇప్పుడు అఫీషియల్‌గా సినిమా టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ ప్రాజెక్ట్ కి 'కిష్కింధపురి' అనే టైటిల్‌ను ఫిక్స్ చేయగా, ఈ ఫస్ట్ లుక్ పోస్టర్‌లో బెల్లంకొండ సాయి శ్రీనివాస్, అనుపమ పరమేశ్వరన్ ఎక్సయిటింగ్ ఎక్స్ ప్రెషన్స్‌తో కనిపిస్తున్నారు. చేతుల్లో జ్వాలలు పట్టుకుని, బెల్లంకొండ శ్రీనివాస్ , అనుపమ ఇద్దరు అడవిలో ఏదో వెతుకుతున్నట్లు కనిపించారు. బ్యాక్ డ్రాప్‌లో ఒక బంగ్లా కనిపియడం థ్రిల్లింగ్ వైబ్‌ని తిసుకొచ్చింది. మొత్తానికి టైటిల్, పోస్టర్ రెండూ మూవీ పై అంచనాలు పెంచగా, ఫస్ట్ లుక్ పోస్టర్ ద్వారా మేకర్స్ ఏప్రిల్ 29న సినిమా ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేస్తామని ప్రకటించారు.

# రావిడపూడి-చిరు సినిమాపై భారీ అంచనాలు

## చిరుకు జోడీగా నయనతార అంటూ వార్తలు

మెగాస్టార్ చిరంజీవి, సక్సెస్ ఫుల్ డైరెక్టర్ అనిల్ రావుపూడి కాంబినేషన్ ఓ మూవీ రాబోతున్న సంగతి తెలిసిందే. ఇటీవల ఈ సినిమా పూజాకార్యక్రమాలు కూడా పూర్తి చేసుకుంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన ఓ రూమర్ నెట్టింట వైరల్ అవుతోంది. అదేంటంటే.. ఈ చిత్రంలో చిరు సరసన మరోసారి నయనతార నటించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. నయనతార తోపాటు ఇందులో బాలీవుడ్ నటి పరిణితి చోప్రా కూడా కీలక పాత్రలో నటిస్తారని సినీ వర్గాల టాక్. ఇప్పటికే నయనతార..చిరుకు జోడీగా సైరా సినిమా చేసిన విషయం తెలిసిందే. అయితే, అందులో సాంగ్స్ కు గానీ, రొమాన్స్ కు గానీ పెద్దగా స్కోప్ లేకపోవడంతో ఫ్యాన్స్ నిరుత్సాహపడ్డారు. ఇక, గాడ్ ఫాదర్ లో చెల్లిగా నటించినా.. ఇద్దరి మధ్య డైలాగ్స్ లేవు. ఈ క్రమంలో అనిల్ తెరకెక్కించబోయే సినిమాలో చిరు, నయన్ కలిసి నటిస్తే.. ఫ్యాన్స్ కు పండగనే చెప్పాలి. ఈ సినిమా కామెడీ, మాస్ ఎంటర్ టైనర్ గా రూపొందనుంది. ఇందులో అనిల్.. వింటేజ్ మెగాస్టార్ ను చూపించనున్నట్లు తెలుస్తోంది. దీంతో చిరు-నయన్ మధ్య రోమాన్స్, సాంగ్స్ చూసి అభిమానులు ఎంజాయ్ చేసే అవకాశం ఉంది. కాగా, ఈ మూవీ షూటింగ్ త్వరలోనే ప్రారంభించనున్నారు. టాలీవుడ్ లో వరుస విజయాలు అందుకున్న దర్శకులో అనిల్ రావిపూడి ఒకరు. రీసెంట్ గా 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకున్నాడు. . ప్రస్తుతం మెగాస్టార్ చిరంజీవి కోసం ఓ స్క్రిప్ట్ రెడీ చేస్తున్నారు. ఇప్పటికే వీరి మధ్య కథా చర్చలు కూడా పూర్తయ్యాయి. వైజాగ్ లో అనిల్ రావిపూడి తన టీమ్ తో కలిసి స్క్రిప్ట్ వర్క్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో సినిమా కథ గురించి మాట్లాడుకుంటే.. ఇది పూర్తిస్థాయి వినోదాత్మక చిత్రమని, ఈ మూవీ షూటింగ్ కోసం తాను ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నాను అని, ఇంతకు ముందు చిరంజీవి పలు ఇంటర్వ్యూలలో ఇప్పటికే చెప్పేశారు. ఈ సినిమాలో మెగాస్టార్ చిరంజీవి కి సిస్టర్ రోల్ ఉందని..ఈ పాత్రలో సీనియర్ హీరోయిన్ జ్యోతిక నటించబోతుందని టాక్ నడుస్తోంది. మరి ఈ వార్తలో ఎంతవరకు నిజం ఉందో తెలియదు, కానీ ఈ న్యూస్ వైరల్ అవుతుంది. ఇంతకు ముందు చిరు ఇంకా జ్యోతిక 'ఠాగూర్' మూవీలో జంటగా నటించారు. అప్పట్లో ఈ జోడికి మంచి మార్కులు కూడా పడ్డాయి. ఇక ప్రజంట్ జ్యోతిక కూడా ఫుల్ ఫామ్‌లో ఉంది.. వరుస సినిమాలు అలాగే పలు హిందీ సిరీస్‌లో కూడా నటిస్తోంది.



# డ్రాగన్ కయాదు కి బిగ్ ఛాన్స్

ఈ మధ్య కాలంలో తమిళ్‌తో పాటు తెలుగు ఇతర సౌత్ ఇండియన్ భాషల్లో ఎక్కువగా వినిపిస్తున్న హీరోయిన్స్ పేర్లలో కయాదు లోహర్ ఒకటి. ఈ అమ్మడు కన్నడ మూవీ ముగిల్పేటతో ఇండస్ట్రీలో అడుగు పెట్టింది. ఆ తర్వాత మలయాళ సినిమా పతోన్పథం నూత్తండులో నటించింది. ఆ వెంటనే తెలుగు సినిమా అల్లూరి లో ఈమె నటించింది. కన్నడం, మలయాళం, తెలుగు సినిమాల తర్వాత ఈమెకు మరాఠీ సినిమాలో ఆఫర్ దక్కింది. 2023లో మరాఠి మూవీ ఐ ప్రేమ్ యు సినిమాలో నటించడం ద్వారా తమిళ్ మూవీ 'డ్రాగన్'లో ఛాన్స్ దక్కింది. ప్రదీప్ రంగనాథన్ కి జోడీగా కయాదు లోహర్ ఒక హీరోయిన్‌గా నటించి మెప్పించిన విషయం తెల్సిందే. అంతకు ముందు చేసిన సినిమాలు పెద్దగా హిట్ కాకపోవడంతో ఆఫర్లు అడపా దక్కించుకుంటూ వచ్చిన కయాదు లోహర్ 'డ్రాగన్' సినిమా సూపర్ హిట్ కావడంతో ఒక్కసారిగా పాపులారిటీని సొంతం చేసుకుంది. కోలీవుడ్‌లో ఏకంగా స్టార్ హీరో శింబు సినిమాలో నటించే అవకాశం దక్కించుకుంది. ఇప్పటికే ఈమె తమిళ్ మూవీ ఇదయం మురళి లో నటిస్తున్న విషయం తెల్సిందే. ఆ సినిమా ఇంకా విడుదల కాకుండానే తమిళ్ స్టార్ హీరో శింబుతో నటించేందుకు రెడీ అయింది. తాజాగా శింబు 49 చిత్ర యూనిట్ సభ్యులు కయాదు లోహర్ కు వెల్‌కమ్ చెబుతూ సోషల్ మీడియా ద్వారా ఒక పోస్ట్‌ను షేర్ చేశారు. ఆకట్టుకునే అందంతో పాటు మంచి నటన ప్రతిభ ఈ అమ్మడి సొంతం అని డ్రాగన్ సినిమాతో నిరూపితం అయ్యింది.టాలీవుడ్‌లో ఈమె ఇప్పటికే అల్లూరి అనే సినిమాలో నటించింది. కానీ తెలుగులో గుర్తింపు దక్కలేదు. డ్రాగన్ సినిమా తెలుగు వర్షన్ కారణంగా ఈ అమ్మడికి గుర్తింపు దక్కింది. తెలుగులో ఈ అమ్మడికి ఇప్పటికే ఒకటి రెండు ఆఫర్లు వచ్చాయని, చర్చల దశలో ఉన్న ఆ సినిమాలు ఈ ఏడాదిలోనే ప్రారంభం అయ్యే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. అతి త్వరలోనే కయాదు లోహర్ తమిళ్, తెలుగు సినిమాల్లో మరింత బిజీ కావడం ఖాయం అంటూ సినీ వర్గాల వారు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. కయాదు లోహర్ ఒకే చెప్పాలే కానీ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో ఆమె ఏడాదిలో అరడజను సినిమాలను చేయగలదు అంటూ ఇండస్ట్రీ వర్గాల వారు అంటున్నారు. కయాదు లోహర్ తన కెరీర్‌ను ఆభరణాల ప్రమోషన్‌తో ప్రారంభించింది. 2021లో టైమ్స్ ఫ్రెష్ ఫేస్ కాంపిటీషన్‌లో పాల్గొనడంతో కన్నడ సినిమాలో అవకాశం దక్కించుకుంది. ఇప్పుడు తమిళనాట ప్రముఖ దర్శకుడు రామ్ కుమార్ బాలకృష్ణన్ దర్శకత్వంలో రూపొందుతున్న %బా=%49 చిత్రంలో నటించే అవకాశం దక్కడంతో ముందు ముందు ఈమె నుంచి మరిన్ని పెద్ద ప్రాజెక్ట్‌లు వచ్చే అవకాశాలు ఉన్నాయి.



# అమెరికాలో కన్నప్ప ప్రచారం

## మే 8వ తేదీ నుంచి వరుస ప్రచార కార్యక్రమాలు



మంచు విష్ణు కీలక పాత్రలో రూపొందుతున్న చిత్రం 'కన్నప్ప' ముకేశ్ కుమార్‌సింగ్ దర్శకత్వం వహించారు. ప్రీతి ముకుందన్ కథానాయిక. ఇప్పటికే చిత్రీకరణ పనులు పూర్తిచేసుకున్న ఈ మూవీ జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. ఈక్రమంలో మంచు విష్ణు ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేశారు. గత కొన్నేళ్లుగా తెలుగు సినిమాలకు అమెరికాలో మంచి ఆదరణ లభిస్తున్న నేపథ్యంలో అక్కడి మార్కెట్‌పైనా దృష్టిపెట్టారు. ఇందులోభాగంగానే 'కన్నప్ప' మూవీకి సంబంధించి పలు ఈవెంట్‌లను ప్లాన్ చేశారు. మే 8వ తేదీ నుంచి వరుసగా ప్రచార కార్యక్రమాలు జరగనున్నాయి. అలాగే రోడ్‌షోలను కూడా నిర్వహిస్తున్నారు. న్యూజెర్సీ ఇందుకు వేదిక కానుంది. డల్లాస్, లాస్ ఏంజిల్స్ సహా అమెరికాలోని పలు ప్రాంతాల్లో 'కన్నప్ప'ను ప్రచారం చేయనున్నారు. 'కన్నప్ప' ప్రచారం విషయంలో మంచు విష్ణు మంచి ప్లానింగ్‌తో ముందుకువెళ్తున్నారు. మే నెల మొదటి 15 రోజుల్లో అమెరికాలో ప్రచారం పూర్తి చేసి, తిరిగి వచ్చిన తర్వాత భారత్‌లో అందుకు సంబంధించిన ఈవెంట్‌లను నిర్వహించనున్నారు. జూన్ 27న విడుదల నేపథ్యంలో నెల రోజుల పాటు వివిధ నగరాల్లో ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలుస్తోంది. అమెరికా పర్యటన పూర్తయిన తర్వాత దీనికి సంబంధించిన షెడ్యూల్ వచ్చే అవకాశం ఉంది. ఇక్కడ ప్రచారంలో సినిమాలో కీలకపాత్రలు పోషించిన నటీనటులు కూడా పాల్గొననున్నారు. మోహన్‌బాబు, శరత్‌కుమార్, ముకేశ్ రుషి, రఘుబాబు, బ్రహ్మానందం తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్, మోహన్‌లాల్, కాజల్, అక్షయ్‌కుమార్ అతిథి పాత్రల్లో కనిపించనున్నారు. ఏవీఏ ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్ ఫ్యాక్టరీ పతాకంపై మోహన్‌బాబు నిర్మిస్తున్న ఈ మూవీకి విష్ణునే కథ, స్క్రీన్‌ప్లే అందించారు. దాదాపు రూ.100 కోట్ల భారీ బడ్జెడెట్‌తో ఈ మూవీని తీర్చిదిద్దారు.

# పూరి జగన్నాథ్-విజయ్ సేతుపతి సినిమాలో కన్నడ నటుడు దునియా విజయ్




ప్రముఖ దర్శకుడు పూరి జగన్నాథ్, మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో రూపొందుతున్న పాన్-ఇండియా చిత్రంలోకి కన్నడ నటుడు దునియా విజయ్ చేరారు. ఈ విషయాన్ని చిత్ర నిర్మాణ సంస్థ పూరి కనెక్ట్స్ సోమవారం అధికారికంగా ప్రకటించింది. ఇప్పటికే ఈ సినిమాలో ప్రముఖ నటి టబు ఒక ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నట్లు వెల్లడించిన సంగతి తెలిసిందే.పూరి జగన్నాథ్, ఛార్మి కౌర్ కలిసి నిర్వహిస్తున్న పూరి కనెక్ట్స్ సంస్థ, తమ అధికారిక ఎక్స్ (ట్విట్టర్) ఖాతా ద్వారా ఈ ప్రకటన చేసింది. "కర్ణాటక నుంచి దేశవ్యాప్తంగా ఉన్న ప్రేక్షకుల హృదయాల్లోకి.. శాండల్‌వుడ్ డైనమో, నటుడు విజయ్ కుమార్ (దునియా విజయ్) గారికి చ%్రూబతీఱూవ్ష్ట్రబజూఫ్ష్ట్రఱ% టీమ్ తరపున స్వాగతం. అందరినీ మంత్రముగ్ధుల్ని చేసే అద్భుతమైన పాత్రలో ఆయన కనిపించనున్నారు" అని నిర్మాణ సంస్థ తమ పోస్టులో పేర్కొంది.ఈ ప్రాజెక్ట్‌లో విజయ్ సేతుపతి కథానాయకుడిగా నటిస్తుండగా, టబు ఒక ఆసక్తికరమైన పాత్రలో కనిపించనున్నారని సమాచారం. కథ, తన పాత్ర నచ్చడంతో టబు వెంటనే ఈ సినిమాకు అంగీకరించినట్లు చిత్ర వర్గాలు తెలిపాయి. ఇప్పుడు దునియా విజయ్ కూడా భాగం కావడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి.

# సమంత శుభం ట్రైలర్ విడుదల

హీరోయిన్ సమంత నిర్మిస్తున్న తొలి మూవీ 'శుభం'. అంత కొత్తవారితో తెరకెక్కిస్తున్న ఈ సినిమాకు 'సినిమా బండి' ఫేమ్ ప్రవీణ్ కండ్రేగుల దర్శకత్వం వహించారు. ఇందులో మల్లిరెడ్డి, శ్రియ కొంఠం, చరణ్ పెరి, షాలిని కొండేపూడి, గవిరెడ్డి శ్రీనివాస్ కీలక పాత్రల్లో నటించారు. తాజాగా ఈ మూవీ ట్రైలర్ ను సోషల్ మీడియా వేదికగా విడుదల చేశారు సమంత. ట్రైలర్ సినిమాపై ఆసక్తిని పెంచింది. ఇందులో సామ్ కూడా కీ రోల్ లో నటించారు. కామెడీ, హర్రర్ నేపథ్యంలో రూపొందించిన ఈ సినిమా మే 9న విడుదల కానుంది.




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613